అంధుల కోసం బ్రెయిలీ బుక్ లిస్ట్‌ను రూపొందించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

అంధులతో కలిసి కేకు కట్ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, జనవరి 4 : అంధుల కోసం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి బ్రెయిలీ బుక్ లిస్ట్‌ని తయారు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అంధుల అక్షర ప్రదాత లూయిస్ 216వ జయంతి వేడుకలను శనివారం కలెక్టరేట్ మీటింగ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో, ఇందిరమ్మ ఇండ్లలో అంధులకు ఐదు శాతం రిజర్వేషన్ కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. దూర ప్రాంతాలలో పనిచేస్తున్న ఆరుగురు అంధ ఉపాధ్యాయులను సౌకర్యాలు ఉన్న మైదాన ప్రాంతాలకు డిప్యూటేషన్ చేయాలని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిణి కేవీ కృష్ణవేణి, పీడీ హౌసింగ్ రాజ్‌కుమార్, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ పద్మ, డీఆర్‌డీఏ మోహన్‌రెడ్డి, సీడీపీఓ హరిత, సునీత, నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదులు, ప్రకాశ్ పాల్గొన్నారు.

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

నల్లగొండ రూరల్ : అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎంపీ గోనారెడ్డి, ఏఐసీబీ జాతీయ ఉపాధ్యక్షుడు, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కరావు అన్నారు. లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకొని నల్లగొండలోని దీన్‌దయాళ్ నగర్ సురదాస్ భవన్‌లోని బ్రెయిలీ విగ్రహానికి డ్వాబ్ అసోసియేషన్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డ్వాబ్ కార్యాలయం ఆవరణలో కొనసాగుతున్న ఆరోరా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. డ్వాబ్ సభ్యులు పెండ్యాల దామోదర్‌రావు, నాగులవంచ వెంకటేశ్వర్లు, ఆరోరా విద్యా సంస్థల చైర్మన్ అశ్విని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు కంటి పరీక్షల ఆలోచన అభినందనీయం

● వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం

నీలగిరి, జనవరి 4 : జిల్లాలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు చేసే ఆలోచన చాలా వినూత్నంగా ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠిని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల 17 బ్లాక్ స్పాట్స్ తగ్గాయని, ప్రస్తుతం 49 బ్లాక్స్ స్పాట్స్ ఉన్నాయయని చెప్పారు. జాతీయ రహదారులపై వెళ్లే డ్రైవర్లకు కంటి పరీక్షలకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీవాణి, ఆర్డీఓ లావణ్య తదితరులు ఉన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే బాలునాయక్



ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇందిరమ్మ ఇండ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జనవరి 4 : దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో 10 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అధికారులను ఆదేశించారు. దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలోనే దేవరకొండలో ఉన్న వంద పడకల ఆస్పత్రిని 200 పడకల ఆస్పత్రిగా మార్చబోతున్నట్లు ప్రకటించారు.

దేవరకొండ రూరల్ : దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం ఎమ్మెల్యే బాలూనాయక్ నమూనా ఇందిరమ్మ ఇంటి పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణాసురేశ్‌గౌడ్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శివయ్య, కొర్ర రాంసింగ్, కె.హరికృష్ణ, డీఈ రామన ర్సింహారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నగేశ్, ఎంపీడీఓ డానియల్, లచ్చిరాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పందిరి జనార్దన్‌రెడ్డికి నివాళి

చందంపేట : మండంలోని ముడుదండ్ల గ్రామానికి చెందిన పందిరి జనార్దన్‌రెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బాలూనాయక్, సీపీఐ మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్‌రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, పల్లా నర్సింహారెడ్డి, పందిరి ప్రతారెడ్డి, బద్యానాయక్, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, మున్నయ్య యాదవ్, సత్తిరెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగయ్య పాల్గొని నివాళులర్పించారు.

విద్యార్థులకు సైబర్ క్రైమ్, ర్యాంగింగ్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ తబిత

మిర్యాలగూడ, జనవరి 4 : పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శనివారం ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ, షీటీఎం ఏఎస్ఐ తబిత సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ప్రభావం, ఈవ్ టీజింగ్, ఆన్‌లైన్ మోసాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు, వాటి నుంచి వచ్చే వేధింపులు, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఒక సీసీ కెమెరా పది మంది పోలీసులతో సమానం : సీఐ

త్రిపురారం, జనవరి 4 :ఒక సీసీ కెమెరా పది మంది పోలీసులతో సమానమని హాలియా సీఐ జనార్దన్ గౌడ్ అన్నారు. త్రిపురారం పోలీస్‌స్టేషన్‌లో శనివారం మండల కేంద్రంలోని వ్యాపారస్థులు, రైతులు తదితరులతో సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే గ్రామాల్లో దొంగతనాలు నివారించవచ్చని, అపరిచిత వ్యక్తులు, అపరిచిత వాహనాలు ఊరిలోకి వచ్చినప్పుడు పసిగట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వై.ప్రసాద్, మట్టయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది ఇబ్రహీం, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఏ సభ్యుడిగా రాజిరెడ్డి

నల్లగొండ సిటీ, జనవరి 4 : కనగల్ మండలం చర్ల గౌరారం గ్రామానికి చెందిన కూసుకుంట్ల రాజిరెడ్డి ఆర్‌టీఏ (రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ)సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒకరిని ఆర్‌టీఏ సభ్యుడిగా నియమించింది. దీనిలో భాగంగా జిల్లాకు రాజిరెడ్డి నియమించింది.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : డీఐఈఓ

హాలియా, జనవరి 4 : ఇంటర్మీయట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు 90 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం జిల్లా ఇంటర్ విద్యాధికారి దస్రునాయక్ శనివారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. తరగతి గదులను, ప్రయోగశాలను తనిఖీ చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో వెనుకబడిన విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఒక లెక్చరర్ నకిలీ సర్టిఫికెట్లతో పని చేస్తున్నారని, అతని సర్టిఫికెట్లు నకిలీవో కావో నిర్ధారించాలని కళాశాల లెక్చరర్లు డీఐఈఓను కోరారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన దూదిగల సైదులు తండ్రి రాములు వయసు:54 సం., వృత్తి బిజినెస్, నివాసం ఇంటి నం.2-27, తుమ్మడము గ్రామము, నిడమనూర్ మండలము, నల్లగొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా విక్రయ దస్తావేజు నం.8515/2024, SRO-Miryalaguda ద్వారా కొనుగోలు చేసినాడు. దాని యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నం.4951/2019, SRO-Miryalaguda, మా ఇంటి వద్ద నుండి బస్‌స్టాండ్ వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి కావున సదరు ఆస్తి యొక్క వివరములు, ప్లాట్ నెం.10, సర్వే నం.659 & 660/A 111.50 చదరపు గజాలు 93.21 చదరపు మీటర్లు, బ్లాక్ నం.28 Mander Nagar, మిర్యాలగూడ పట్టణము & జిల్లా సదరు ఆస్థి యొక్క హద్దులు ఉత్తరం: ప్లాట్ నం.10, పార్ట్ గల స్థలము, దక్షిణం:15.00 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.09 గల స్థలము, పడమర 30.00 వెడల్పు రోడ్డు, ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లైంటుకు తిరికి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంత్రముననచో తగిన ఆదారములతో (5) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393
నల్లగొండ
తేది:03-01-2025

ఆశ వర్కర్ యూనియన్ నూతన కమిటీ

నార్కట్‌పల్లి, జనవరి 4 : మండలంలో ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంస్థ 26 మందితో నూతనంగా కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీసం వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, రూ. 50లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మట్టి ఖర్చులు రూ. 50వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ రూ. 5లక్షలు ఇవ్వాలని కోరారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జీపు జాతా కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, నూతన కమిటీ మండల అధ్యక్షులుగా కొండ వాణి, సంద్రగోని సంధ్య, రాజేశ్వరి, విజయలక్ష్మి, నాగలక్ష్మి, పద్మ, మొత్తం 26 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు.

గ్రామ పంచాయతీల్లో నర్సరీలను సిద్ధం చేయాలి

● ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి : డీఆర్‌డీఏ శేఖర్‌రెడ్డి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, జనవరి 4 : కోరిన ప్రతి కూలీకి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ డీడీ వై. శేఖర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్లస్టర్ పరిధిలోని ఎనిమిది మండలాల ఉపాధి హామీ సంబ్బందితో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలు రోజుకు 5 నుంచి 6 గంటలు పని చేసే విధంగా ప్రోత్సహించి, రోజుకు రూ.300 కూలీ పొందేలా చూడాలని, వర్క్ సైట్‌లో రోజుకు రెండు పర్యాయాలు ఫొటో క్యాప్చర్ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల జనవరి నుంచి రోజుకు 25 మంది కూలీలు, ఫిబ్రవరిలో 50 మంది, మార్చిలో 80 మంది కూలీలు పనికి హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 2024-25లో గ్రామ పంచాయతీకో నర్సరీ చొప్పున ఏర్పాటు చేసి మొక్కలు పెంచేందుకు సిద్ధం చేయాలని, ప్రతి జీపీలో వెయ్యి ఈత, తాటి చెట్లు పెంచాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్స్‌గా ఎంపికైన పొందిన సోమారిగూడెం, నిడమనూరు గ్రామాల ఫీల్డ్‌అసిస్టెంట్స్‌ను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు పీడీ నవీన్‌కుమార్, ఏపీడీ బాలకృష్ణ చారి, ఎంపీడీఓ శేషగిరి శర్మ, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఈసీలు, టీఏలు పాల్గొన్నారు.

కర్నాటి విద్యాసాగర్‌కు బీఆర్ఎస్ నేతల పరామర్శ

పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, పాల్వాయి స్రవంతి రెడ్డి

మర్రిగూడ(నాంపల్లి), జనవరి 4 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ తల్లి పార్వతమ్మ ఇటీవల చనిపోయారు. శనివారం గ్రామంలో ఆమె దశదిన కర్మ నిర్వహించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్లు వై.సతీశ్ రెడ్డి, దినేశ్ చౌదరి, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు పల్లె రవికుమార్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, వల్లమల కృష్ణ, కడారి స్వామి యాదవ్, అనంత రాజు గౌడ్, పడాల సతీశ్, నూకల యుగేందర్ రెడ్డి, రవి నాయక్ పార్వతమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్

మిర్యాలగూడ, జనవరి 4 : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక సెలవు వినియోగించుకోకుండా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులను శనివారం ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంవత్సరంలో పురుషులకు 22, స్త్రీలకు 27 సాధారణ సెలవులు ఉంటాయని, ఆ సెలవులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా విద్యార్థులకు అందుబాటులో అంకితభావంతో పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్‌నాయక్, అనిత, జ్యోతి పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్‌బేగం, దావుర్యా, సంతోష్, అనితాజ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకటరమణరెడ్డి, బేబి రాణి, జ్యోతి, కాంతయ్య, కరుణాకర్, పద్మావతి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, స్వామి, మీనా, భవాని, సీమా, నస్రీన్, ధనమ్మ, పేరయ్య పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పడుతాయి

● జెన్‌కో సీఈ మంగేశ్‌కుమార్

జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న జెన్‌కో సీఈ మంగేశ్‌కుమార్

నందికొండ, జనవరి 4 : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృడత్వానికి ఎంతగానో తోడ్పడుతాయని జెన్‌కో సీఈ మంగేశ్‌కుమార్ అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీలోని డీఏవీ పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్‌లో ఆయన పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను చదువులతోపాలు క్రీడల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అంజేశారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎస్ఈలు బి.రఘురామ్, రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వాసుదేవ్, పీఈటీ సాయికృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ జాతాకు స్వాగతం

స్వాగతం పలుకుతున్న నాయకులు

నకిరేకల్, జనవరి 4 :ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవం, 11వ మహాసభల జాతాకు నకిరేకల్ బైపాస్‌లోని తాటికల్ ఫ్లైఓవర్ వద్ద టీఎస్‌యూటీఎఫ్ నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నకిరేకల్ పట్టణానికి ర్యాలీగా బయల్దేరారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ. వెంకట్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. శ్రీనివాసాచారి, పి. వెంకటేశం, నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె. శ్రీనివాస్, శాలిగౌరారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె. రవికుమార్, కేతేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి. జయసాగర్, నాయకులు తిరుమలయ్య, హరికృష్ణ, భద్రయ్య, ఉపేందర్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ప్రజలకు సత్వర సేవలు అందించాలి

● సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్



తాసీల్దార్ కార్యాలయ అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ, జనవరి 4 : అధికారులు ప్రజలకు సత్వర సేవలు అందించాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. మిర్యాలగూడ తాసీల్దార్ కార్యాలయ అదనపు భవనాన్ని శనివారం ఆయన తాసీల్దార్ హరిబాబుతో కలిసి ప్రారంభించారు. భవన నిర్మాణ దాత స్వర్గీయ గుడుగుంట్ల వెంకటయ్య పేరు మీద వారి కుమారులు గణేశ్, సుబ్రహ్మణ్యం, అల్లుడు రఘు సహకారంతో గదులను నిర్మించారు. ప్రస్తుత పాత భవనం విశాలంగా లేకపోవడంతో చాంబర్, సమావేశం హాలు, కంప్యూటర్ రూమ్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గదులు ఇరుకుగా ఉండేవి. ఈ సందర్భంగా దాతల కుటుంబసభ్యులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ శ్రీనివాస్‌శర్మ, తాసీల్దార్లు జవహర్‌లాల్, సురేశ్, డీటీ కల్పన, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణచౌదరి, రైస్ మిల్లర్ రంగా శ్రీధర్, నాయకులు గుడిపాటి నవీన్, చిల్లంచర్ల శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతి

మిర్యాలగూడ, జనవరి 4 : దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమ కింద ఆర్ఓఎఫ్ఆర్ భూములు కోల్పోయిన నిరుపేద గిరిజన రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని శనివారం దామరచర్ల మండలంలోని వీర్ల పాలెం, దుబ్బతండా, సాత్‌తండా గ్రామాలకు చెందిన రైతులు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు బాలూనాయక్, చందు, రాముడు మాట్లాడుతూ తమ తాత తండ్రుల కాలం నుంచి భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, 2006, 2007 సంవత్సరంలో ప్రభుత్వం తమకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిందని, ప్రభుత్వం స్పందించి తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్తులు వెంకటేశ్వర్లు, సైదానాయక్, మానియా, గోవింద్, సైదా, గోపినాయక్, రవి, తావు, పాండు, సైదా, హనుమంతు, ఆంగోతు శ్రీను, శంకర్, గోవింద్, నాగునాయక్, సేవా, మునినాయక్ పాల్గొన్నారు.

నల్లగొండలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 4 : పట్టణంలో పలు ప్రాంతాల్లో 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీఈ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మిర్యాలగూడ రోడ్డు, ప్రకాశం బజారు, మాన్యంచెల్క తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

సోమరాజుకు మాజీ ఎమ్మెల్యే నివాళి

మిర్యాలగూడ రూరల్, జనవరి4 : మండలం పరిదిలోని శ్రీనివాసనగర్ కు చెందిన చిలుకూరి సోమరాజు (80) వయోభారంతో శుక్రవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి వెళ్లి సోమరాజు మృదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు బోగవెల్లి వెంకటరమణ చౌదరి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్ , బీఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్, శ్రీరాం, పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, సత్తిబాబు, వెంటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

చందంపేట(నేరేడుగొమ్ము), జనవరి 4 : నేరేడుగొమ్ము మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఆర్డీఓ రమణారెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. కేతేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 3లో 1.23 గుంటల భూమిని గ్రామానికి చెందిన వడ్త్య ఝాన్సీ భర్త లచ్చిరాం ఆక్రమించుకొని సాగు చేస్తున్నారు. ఈ భూమి ప్రభుత్వ భూమిగా తేలడంతో ఈ మేరకు రెవెన్యూ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. శనివారం భూమిని స్వాధీనం చేసుకొని కడీలను ఏర్పాటు చేశారు. వారి వెంట ఆర్ఐ నిజ్జర్, అనిల్, తదితరులు ఉన్నారు.

ఇసుక లారీల పట్టివేత

కట్టంగూర్, జనవరి 4 : అక్రమంగా తరలిస్తున్న ఏడు ఇసుక లారీలను శనివారం మండల కేంద్రంలో మైనింగ్, విజిలెన్స్, రవాణా శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రం నుంచి ఏడు లారీల్లో అక్రమంగా అధిక లోడ్‌తో ఇసుకను హైదరాబాద్ తరలిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు మైనింగ్, విజిలెన్స్, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా కట్టంగూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై కాపు కాచి ఇసుక లారీలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న లారీలపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

శాలిగౌరారం, జనవరి 4 : సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో మండలంలోని వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ శనివారం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన టెస్ట్‌లో పవిత్ర ప్రథమ, సౌమ్య, పద్మారావు, పూజ మూడో స్థానంలో నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

నార్కట్‌పల్లి వివాదాస్పద స్థలంపై ప్రొసీడింగ్ జారీ

నీలగిరి, జనవరి 4 : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న స్థలం వివాదంపై జిల్లా పోలీస్ యంత్రాంగం 164 బీఎన్ఎస్ఎస్ యాక్టును ప్రకటిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. నార్కట్‌పల్లి బస్టాండ్ పక్కన ఉన్న 18 గుంటల కూరగాయల మార్కెట్ స్థలం గురించి ఘర్షణలు, వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా ఇరువర్గాలకు చెందిన 11 మందిని తాసీల్దార్ ఎదుట రూ.5లక్షల పూచీకత్తుపై సత్ప్రవర్తనకు బైండోవర్ చేశారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

చిట్యాల, జనవరి 4 : మండలంలోని వట్టిమర్తి ప్రభుత్వ పాఠశాల 4వ తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ గురుకుల ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు వరమైన గురుకుల పాఠశాలలో సీటును సులభంగా సాధించాలనే ఉద్దేశంతో ఈ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యారాలు వై. జానకి, ఉపాధ్యాయులు సరస్వతి, మౌనిక, సరిత, భారతి, విమల పాల్గొన్నారు.

కేటీఆర్, హరీశ్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యేలు

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవీంద్రకుమార్

హరీశ్‌రావుకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న చిరుమర్తి, నరేందర్‌రెడ్డి



కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి

చందంపేట(దేవరకొండ), జనవరి 4 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు రవీంద్రకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బొకేను అందజేశారు.

నకిరేకల్ : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నార్కట్‌పల్లి : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చెర్వుగట్టు మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి శనివారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధులకు తగిన సౌకర్యాలు కల్పించండి

● జడ్జి కుమారి మంజుల సూర్యవర్



నకిరేకల్ : ఓల్డేజ్ హోమ్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కుమారి మంజుల సూర్యవర్

నకిరేకల్, జనవరి 4 : ఓల్డేజ్ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు తగిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కుమారి మంజుల సూర్యవర్ సూచించారు. నకిరేకల్ పట్టణ శివారులోనున్న ఓల్డేజ్ హోమ్‌ను శనివారం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్, జడ్జి మంజుల సూర్యవర్ సందర్శించారు. అనంతరం ఆశ్రమ ఆవరణ, వంట గది, నివాస గదులను పరిశీలించారు. వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పండ్లు, బ్రెడ్డు ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. ప్రకాశ్‌రావు, చైర్మన్ ఎన్. రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్

మాట్లాడుతున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, జనవరి 4 : రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం దశల వారీగా అమలు చేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని సీఏమ్మార్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసాపై రైతులు అధైర్యపడొద్దని, ప్రక్షాళన జరుగుతుందని సంక్రాంతి తర్వాత అమలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తుందన్నారు. అంతకు ముందు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, డైరెక్టర్లతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తాసీల్దార్ యాదగిరి, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, అన్నెబోయిన సుధాకర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

రోడ్డు భద్రతా మాసోత్సవాల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జనవరి 4 : వాహనదారులు, పాదచారులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న జాతీయ మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి బైక్‌లపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మండల కేంద్రంలో 300 హెల్మెంట్లను పంపిణీచేశారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆస్పత్రులు, ఆర్ఎంపీలను ఆశ్రయించడం వల్ల పేదలు నష్టపోతున్నారు

మునుగోడు : గ్రామాల్లో ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులు, ఆర్ఎంపీలను ఆశ్రయించడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి నల్లగొండ, యాద్రాది భువనగిరి జిల్లా వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్లగొండ, యాదాద్రి డీఎంహెచ్ఓలె పుట్ల మధు, మనోహర్, నల్లగొండ డీసీహెచ్ మాత్రు, డిప్యూటీ డీఎంహెచ్ఓ కళ్యాణ్‌చక్రవర్తి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల మళ్లీ ఫ్లోరైడ్ జాడలు బయట పడుతున్నాయని అన్నారు. అధికారులు బోరు నీళ్లు, మిషన్ భగీరథ నీళ్లు కలువకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నల్లగొండ, యాదాద్రి ఆర్‌డబ్ల్యూ ఎస్ఈలు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, చౌటుప్పల్, భువనగిరి, నల్లగొండ ఈఈలు లక్ష్మీనారాయణ, కరుణాకర్, శాంతికుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలని వినతి

చండూరు : సమయానికి పాఠశాలలకు రాని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేశ్ శనివారం కొండాపురంలో వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తే అక్కడే నివాసం ఉండేటట్లు చూడాలని కోరారు.

ఎల్ఓసీ అందజేత

చండూరు : చండూరు మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన మహమ్మద్ యూసుఫ్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్య కోసం మంజూరైన రూ.2.50లక్షల ఎల్ఓసీని శనివారం తన క్యాంప్ కార్యాలయంలో బాధితుడి కొడుకు నదీమ్‌కు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అందజేశారు.

రామడుగు ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం

హాలియా, జనవరి 4 : మండలంలోని రామడుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పలువురు దాతలు తమ వంతు సహకారం అందజేశారు. ధరావత్ దేవా ఉదయ్‌శ్రీ 15 వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్, దొండేటి సైదిరెడ్డి నారాయణమ్మ దంపతులు స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట మధు, జీవిత, ప్రసాద్, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, చెన్ను వెంకట్‌రెడ్డి, మంచుకంటి మధు, సయ్యద్‌మియా, చింతపల్లి రవీందర్, రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి గిరి తదితరులున్నారు.